జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 21 | మార్చి | 2025 • పేజీలు : 8



## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్

- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం.



**కరీంనగర్ క్రైం,మార్చి 20, ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం

మిగతా 2 లో...




## జగిత్యాల మున్సిపాలిటీ...
# పనిచేస్తుందా ? లేదా..?

- జగిత్యాల మునిసిపాలిటీలో అధికారుల తీరుపై విమర్శలు
- విచ్చలవిడి నిర్మాణాలు అడ్డుకోని అధికారులు
- తీగ లాగితే అధికారుల డొంక కదులుతుంది.
- కలెక్టర్ ఆదేశాలు కూడా పాటించని వైనం

2 లో..





## సజావుగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించాలి

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా
- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
- 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా
- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు
- జగిత్యాల జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ తన చాంబర్ నుంచి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

2 లో...

## ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలులు

- కలెక్టర్ పమేలా సత్పతి.




**హుజురాబాద్ రూరల్, మార్చి 20 (ప్రజాజ్యోతి):** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో "కిటోస్ జెన్ -25 క్రీడా సాంస్కృతిక ఉత్సవంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నిష్ణాతుల శ్రామికుల సేవ ఎంతో విలువైనదని, దేశమును అభివృద్ధి చెందిన దేశంగా

మిగతా 2 లో...



## ప్రాణ సంకటంగా మారుతున్న...
# కుక్కలు, కోతులు పందులు..!

8 లో..

- ఓ పక్క కుక్కల భీభత్సం, మరోపక్క కోతులు, పందుల బెడద.
- శాశ్వత నివారణ చర్యలు లేవా....?
- భయం గుప్పిట్లో మండల ప్రజలు....!
- రోజు రోజుకీ పెరుగుతున్న కుక్కల, కోతుల బారినుండి తప్పించుకోవాలంటే సాహసం చేయాల్సిందేనా...?

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి...)

వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

# సజావుగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించాలి



**జగిత్యాల బ్యూరో, మార్చి20, ప్రజాజ్యోతి:** శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో తప్పనిసరిగా బందోబస్తు ఉండాలని, ఎక్కడ ఎటువంటి లీకేజీలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ ఉందని తెలిపారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.,పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు . ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా సిబ్బంది, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లు పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 10వ పరీక్షలకు 11,865 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు. పరీక్షల నిర్వహించే సిబ్బంది, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లకు శిక్షణ అందించామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల మున్సిపాలిటీ పనిచేస్తుందా ? లేదా..?

**జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి):** జగిత్యాల మున్సిపాలిటీలో అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. తరచు మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతుండడం జిల్లా కేంద్రంలోని బల్దియాను అప్రతిష్ట పాలు చేస్తోంది. కాసుల వేటలలో కళంకితలుగా మారినా అధికారుల అలసత్వంతో మునిసిపల్ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు.మునిసిపల్ కేంద్రంలో కబ్జాదారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను, భూములను పరిరక్షించి పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వానికి మున్సిపల్ శాఖ అధికారులు వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కొందరు అధికారులు నిర్వహిస్తున్న పనుల తీరుకు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ఉంది అని ప్రజలుమండిపడుతున్నారు. జగిత్యాల మున్సిపాలిటీలో తారాస్థాయిలో అవినీతి జరుగుతుంది అని చెప్పడానికి ఇదే ఒక ఉదాహరణగా ఉంది. మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. నిర్మాణ అనుమతులు జారీ చేసే ముందు స్థల పరిశీలన చేయకపోవడంతో అక్రమాలకు తావి తీస్తుంది.అక్రమ కట్టడాలు నిర్మిస్తూ మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అంటున్న భవన నిర్మాణదారులు మరియు బిల్డర్లు ఎక్కడ చూసినా అడ్డగోలు నిర్మాణాలకు నిలువెత్తు సాక్షాలు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నటౌన్ప్లానింగ్ అధికారులు. ఇన్ని జరుగుతున్న కానీ నిద్రిస్తున్నటౌన్ప్లానింగ్ యంత్రాంగం, ఎవరికి అందాల్సినవి వారికీ అందితే సుఖంగా నిద్రిస్తారు అని అంటున్న ప్రజలు. ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆక్రమణదారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది వారి ఆగడాలకు



అంతులేకుండా పెద్ద పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి, మొదట్లో చూసి చూడనట్లుగా వ్యవహరించిన అధికారులు నిర్మాణం సగం పూర్తికాగానే నిర్మాణదారుడు పరిస్థితిని బట్టి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకదాని గురించి పర్మిషన్ తీసుకొని కట్టడాలు మరోలా నిర్మిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రూవల్ ఇచ్చిన తర్వాత ఆ బిల్డింగ్ ఏ విధంగా కడుతున్నారు ఎన్ని అంతస్తులు వేస్తున్నారని పర్యవేక్షణ చేయాలి కానీ అలాంటి పర్యవేక్షణ చేయడం లేదు, రెసిడెన్షియల్ పేరుతో పర్మిషన్ తీసుకొని కమర్షియల్ నిర్మాణం పెద్ద పెద్ద బిల్డింగులు, అపార్ట్మెంట్లు అయితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నప్పటికీ తమ ముడుపులు తమకు ముడితే చాలు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తం ఉందని ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే పెద్ద పెద్ద మాల్స్ కానీ అపార్ట్మెంట్స్ నిర్మాణాలు చేసేటప్పుడు ఫైర్ సేఫ్టీ ఉండే విధంగా, ఫైర్ ఇంజన్ తిరిగే కానీ స్థలాన్ని వదిలిపెట్టి కట్టాలి కానీ అలాంటి ఏమీ లేకున్నా కానీ పర్మిషన్లు ఇస్తూ చూస్తూ ఊరుకుంటున్నారు.మొన్నటికి మొన్న ఈ సంవత్సరం ఫిబ్రవరి 4వ రోజున బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు ఆక్రమణ చేస్తూ ఒక కట్టడం కట్టడం జరిగింది అలాగే 25వ వార్డులో నాలాను ఆక్రమణ చేసి కట్టడం కడుతున్నారు అని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఇప్పటివరకు పట్టించుకోని వైనం, దీనిపై అధికారులకు సహ చట్టం ద్వారా అడిగినా కానీ అధికారులు మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాము అని తెలిపారు కానీ, ఇప్పటివరకు చర్యలు శూన్యం.ఇది ఇలా ఉంటే ఏకంగా పట్టణ 1వ వార్డు ధర్మపురి రోడ్డు ప్రధాన రహదారి కి ఆనుకుని ఉన్న, సర్వేనంబర్ 62 స్థలంలో గత పది సంవత్సరంల క్రితం ఎలాంటి అనుమతులు లేకుండా జి+2 (మూడంతస్తుల భవనం) నిర్మించినారు. అందులో సగబాగం పిల్లర్లు కూడా లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టినారు. ఇట్టి ఇంటికి నంబర్ 7-4-29/డి కలదు. ఇట్టి భవనం లో 2017 సం.నుండి దుకాణ సముదాయము మరియు పై అంతస్తులో కుటుబంలు నివాసం ఉంటున్నారు. కానీ అధికారులు పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు ఇవ్వడం చూస్తే అధికారులు ఎలా పని చేస్తున్నారు అనేది అర్థమవుతుంది. అధికారుల తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తే అక్రమ కట్టడాలు ఎలా వెలుస్తాయి ఇక్కడ చూస్తే టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తూనే ఉంది. .పేదల ఇల్లు కట్టుకుంటే ఇబ్బందులు పెట్టే మున్సిపల్ అధికారులు పెద్దవాళ్లకు వత్తాసు పలుకుతున్నారు మొదటి నుంచి అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు దీంతో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అక్రమ నిర్మాణాల మీద ఉక్కుపాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాలను నియంత్రించాలి...



అనుమతులు లేవు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు. మనల్ని ఎవరు అడిగేది అనే తరహాలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేస్తున్నారు.నిర్మాణదారులు అధికారుల అండ దండలతో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారు దీనిపై ప్రజల నుండి తీవ్ర అభ్యంతరం వ్యక్తం అవుతున్న కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

- **జుంబర్తి రవి , వాణి నగర్, జగిత్యాల**

# ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలులు

(మొదటి పేజీ తరువాయి...)

తీర్చిదిద్దుటకు వీరి సేవలు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యముగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకున్నచో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ప్రజలు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తారని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంజనీరింగ్ కళాశాలలను నడపడం ఎంతో ప్రయాసలతో కూడి ఉన్నదని, మౌళిక సదుపాయాలు కల్పించడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడి ఉన్నదని, అందువలన ఇంజనీరింగ్ విద్యార్థులు తమ భవిష్యత్తును ఛాలెంజింగ్ గా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. కళాశాలలో సేవా దృక్పథంతో నడుపుతున్నందున యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఉద్యోగంలో పని చేస్తున్న ప్రాజెక్టు ఇంజనీర్లకు ఒక ప్రాజెక్టు పట్ల విశేషమైన అవగాహన కలిగి ఉండి ఎటువంటి సమస్యనైనా సులభముగా పరిష్కరిస్తారని అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, అదే విధంగా ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ వంటి ఆర్గనైజేషన్ లో చేరి దేశ సేవలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయకత్వ లక్షణాలను అలవరచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కళాశాల చైర్మన్ రాజ్యసభ మాజీ సభ్యుడు క్యాప్టెన్ వి. లక్ష్మి కాంత రావు మాట్లాడుతూ క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థికి న్యాయకత్వ లక్షణాలు వస్తాయని, నేషనల్ క్యాండిడేట్ క్రాప్స్ ఎన్.సి.సి లో పాల్గొని క్రమశిక్షణ కలిగిన దేశ పౌరుడిగా రూపొందాలని అన్నారు. కళాశాల సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించే ఉద్దేశ్యముతో ఈ కళాశాల ప్రారంభించబడినదని వివరించారు. కళాశాల నాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ ను సంపాదించిందని, ఇంతే కాకుండా అటానమస్ స్థాయిని పొందినదని వివరించారు. డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ వివిధ క్రీడా సాంస్కృతిక, సాంకేతిక పోటీలు జరుగుతున్నాయని, పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని వికసింప చేసేందుకు సాంకేతిక ఉత్సవాలు తోడ్పడుతాయని వివరించారు. కళాశాల ట్రెజరర్ వి. ఇంద్రనీల్ మాట్లాడుతూ కళాశాల సాధించిన వివిధ విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. ఈశ్వరయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. సమిత, మాజీ ఎంపిపి సరోజన, డాక్టర్ శంషిత, డాక్టర్ సునీత, రాజు, అభిరామ్, సింధుజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అంద జేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ చారి, ఖాజీ మహమ్మద్ బాలీఖ్ ఉద్దీన్













**కోరుట్ల,మార్చి 20 ప్రజజ్యోతి ప్రతినిధి:** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు రామకృష్ణ చారి, ఖాజీ ఎండి. బాలీఖ్ అన్నారు ..మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అన్వర్ సిద్దిఖీ అధ్యక్షతన బుధవారం పట్టణంలోని మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు, హైందవ సోదరులు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఆనంతరం సామూహిక నమాజ్ చేయించారు.ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు రామ కృష్ణ చారి, ఖాజీ మహమ్మద్ బాలీఖ్ ఉద్దీన్ లు మాట్లా డుతూ సర్వమత సారం ఒక్కటేనని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు.మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు..లౌకిక విలువలు కాపాడ తూ.. ప్రజల్లో ఐక్యత, స్నేహ భావాన్ని పెంపొందించే విధంగా జర్నలిస్టు చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని కొనియాడారు.ముందస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డా. అనూప్ రావు,డా. రేగుంట రాజేష్,డా.రమేష్, ధర్మారం తహసీల్దార్ వకీల్ ,ఆర్ఐలు అమర్ సమద్, మహ మూద్,వ్యాపారవేత్త అజరుద్దీన్,సీనియర్ జర్నలిస్ట్ గంగుల రామ్ గోపాల్, ముక్కెర చంద్రశేఖర్, సాజీద్ అలీ, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గౌస్ ఉర్ రహమన్,ముస్లిం సోదరులు,కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ,కాంగ్రెస్ నాయకులు, నాయకురాలు,సోగ్రాభి,అక్బర్ నయీమ్,ప్రజా సంఘాల నాయకులు పేట భాస్కర్, చెన్న విశ్వనా థం,రాజేష్, షాహిద్ మైనార్టీ రిపోర్టర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్




**కోరుట్ల మార్చి 20 ప్రజజ్యోతి ప్రతినిధి:** ట్టణంలో రోడ్డుపై వెళ్లే ప్రజలకు త్రాగునీరు సమస్య ఉండకుండా పట్టణంలో మహిళా సంఘాల ద్వారా చలి వేంద్రాలను ఏర్పాటు చేసి, గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ కుమార్, ఇన్చార్జి మేనేజర్ క్రాంతి కుమార్, టీ. మ్. సి శ్రీరామ్ గౌడ్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగాఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల మార్చి 20 ప్రజజ్యోతి ప్రతినిధి:** పట్టణంలో ముదిరాజ్సంఘాల ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా జిల్లా యూత్ అధ్యక్షుడు ఉరుమళ్ళ చరణ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంల ముదిరాజ్ సంఘాల అధ్యక్షుడు అల్వాల శంకర్ పోగుల భూమయ్య,మురళి ఏడ్ల శ్రీను, అనిల్ ,నాగరాజు ,ప్రశాంత్ వేంకటేష్ ,సంతు,భీమాసింగ్ ,సత్యం, నరేష్ నర్సన ముదిరాజు సభ్యులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన





**కొడిమ్యాల,మార్చి 20,(ప్రజాజ్యోతి ):** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థాన ఆవరణలో గిరి ప్రదక్షిణ చేసే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అటవీశాఖ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.నిర్మాణానికి రూ.4.51నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల రేంజ్ అధికారి గులాం మెయినోద్దీన్,డిప్యూటీ రేంజర్ మౌనిక,నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,గోల్కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర జనరల్ పరీక్షలు

**జగిత్యాల బ్యూరో, మార్చి 20, ప్రజాజ్యోతి:** తెలంగాణలో మార్చి 6వ, తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు పరీక్షలు గురువారం రోజుతో ముగిసాయి.. గురువారం రోజున జరిగిన రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలో 5984 విద్యార్థులకు గాను 5848 విద్యార్థులు హాజరైనారు 136 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారుఈ పరీక్షలలో విద్యార్థులు అనుకున్న విధంగా మార్కులు స్కోరు చేయలేము అనుకుంటే రాబోయే మే నెలలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో మంచి మార్కులు పొందే అవకాశం ఉంది. కావున సమయాన్ని వృధా చేయకుండా ఆయా సబ్జెక్టులు ప్రిపేర్ కావలసిందిగా ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి మరియు పరీక్షల కన్వీనర్ శ్రీ బి నారాయణ తెలియజేశారు.

# కమణీయం నరసింహుని ఏకాంతోత్సవాలు



**ధర్మపురి (మార్చి 20)ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో మార్చి 10నుండి ప్రారంభమైన బ్రమోత్సవాలలో భాగంగా గురువారం యోగ(పాత) లక్ష్మి నరసింహుని ఏకాంతోత్సవం కమణీయం. స్వామి వారు ఆసిన్నులైన సేవ ఆలయం లోపల నరసింహ స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ అర్చకులు ప్రత్యేక పూజల మధ్య ఆలయ కమిటీ చేర్మెన్, కమిటీ సభ్యులు వేలాది భక్తులు ల నరసింహ నమ స్మరణలా మధ్య స్వామి వారికీ ఏకాంతోత్సవం నిర్వహిస్తున్నారు. గురువారం యోగ నరసింహ స్వామి కు నిర్వహించగా, శుక్రవారం, శనివారలు వెంకటేశ్వర, ఉగ్ర(కొత్త)నరసింహుని ఏకాంతోత్సవాలు నిర్వహిస్తారు.

# స్వామివారి అద్దాల మండపంలోకి నూతనంగా ధాతల ద్వారా తయారు చేసిన ఉయ్యాల(తొట్లె)



**ధర్మపురి (మార్చి 20)ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా లోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము లోని శ్రీ స్వామివారి అద్దాల మండపం లోకి నూతనంగా ధాతల ద్వార కర్రల తో తయారు చేసిన ఉయ్యాల(తొట్లె)ను గురువారం రోజు సమర్పించినారు. దీనికి అవసర కర్రను జగిత్యాల డీ యఫ్ ఓ రవిప్రసాద్ ఇవ్వడం జరిగింది. ఈ ఉయ్యాల తయారీకి ఛార్జీలను తొడుపునూరి శ్రీనివాస్ శ్రీదేవి మ్యాచింగ్ సెంటర్ కరీంనగర్ వారు సమకూర్చినారు.సుమారుమొత్తం విలువ –90,000 కాగా కర్ర విలువ–50,000, కూలీలు– 40,000 రూపాయలు అనికార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

# రామాలయం పునః నిర్మాణానికి శ్రీకారం



**చొప్పదండి, మార్చి 20 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో వేలాది సంవత్సరాల చరిత్ర కల్గిన చొప్పదండిసీతా రామచంద్రస్వామి ఆలయం పునఃనిర్మాణానికి ఈ శ్రీరామనవమి తర్వాత శ్రీకారం చుడుతున్నట్లు ఆలయ అనువంశిక అర్చక కమిటి తేలిపింది. విశ్వావసు ఉగాది రోజు బాల ఆలయం నిర్మాణంకు భూమి పూజా చేస్తామన్నారు. సింహాచలం అర్చకుల త్యాగపలితంతో నిర్మితమై వందలసంవత్సరాలనుంచి పూజలు అందుకుంటున్న రామాలయం శిథిలావస్థకు చేరుకుంది. భవ్యమైన రామ మందిరం నిర్మాణం చోప్పదండి పట్టణానికి ఆద్యాత్మిక చింతన కలిగిన కోంతమందితో తాత్కాలిక కమిటి ఏర్పాటు చేస్తున్నట్లుపెర్కోన్నారు.రామాలయం విషయం లో కోందరు రాజికియ కోణంలో పనిగట్టుకోని రాముడిని,రామభక్తులపై విమర్శలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రామాలయం నిర్మాణం కోసం ఒక్క రూపాయి చందా వసూలు చేయలేదని ప్రతి ఏటా కళ్యాణోత్సవం నిర్వహణ అన్నదానం కోసంభక్తులు చందాలు ఇచ్చారని ప్రతిపైసకు లేక్కా ఉందన్నారు.అందులో మిగిలిన సోమ్ముతో ఆలయానికి భూమి కొనుగోలు చేశామని శ్రీరామ నవమి తర్వాత పత్రిక ముఖంగా మిగులు నిధులు ప్రకటిస్తామని పెర్కోన్నారు.ఆలయం నిర్వహణ అనాదిగా అయ్యగార్ల చేతిలోనే ఉందని ఆలయంలోని శ్రీరాముడు ప్రపంచంలోని ప్రతి హిందువుకు సంబంధించిన ఆరాధ్యుడని వారు చేప్పారు.రాముడు అందరివాడు,శ్రీరామలయం పెరిట వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి కోందరు రాజకియాలకు పాల్పాడుతున్నారని ఆరోపించారు.ఆలయకమిటిల నిర్వహణ లో ఉన్న ఆలయానికి సంబంధించిఎవరికి వారు చందాలు వసూలు చేసె సంప్రదాయం మంచింది కాదన్నారు.పట్టణంలో వివిధ ఆలయాలకు కమిటీ ఉన్నాయని వాటికి కూడా ఏవరుపడితే వారు చందాలు వసూలు చేయవచ్చాని వారు ప్రశ్నించారు. రామాలయం రాజకియ అంశం కాదని ధర్మ విషయం అన్నారు. కోందరి ప్రోద్బలంతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆలయ అర్చక నిర్వహణ కమిటీ హజరుకాబోమని తేలిపారు. ఈ సమావేశం రామాలయ అనువంశిక అర్చక కమిటి సభ్యులు సింహాచలం జగన్ మోహన్ స్వామి సింహాచలం హరికృష్ణ స్వామి సింహాచలం ప్రభాకరచార్యులు సింహాచలం మురళిమేహన చార్యులు సింహాచలం నరేందర్ స్వామి సింహాచలం విశ్వ మేహన్ సింహాచలం విద్యాసాగర్ స్వామి సింహాచలం శ్రీనివాస్ సింహాచలం వినొద్ సింహాచలం వేంకటేశ్వర్లు సింహాచలం అనంత స్వామి సింహాచలం హరిన్ సింహాచలం ప్రణయ్ సింహాచలం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్నపల్లిలో లఘు చిత్ర షూటింగ్ సందడి



**సుల్తానాబాద్, మార్చి 20(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో లఘు చిత్ర షూటింగ్ జరగడంతో సందడి నెలకొంది. గురువారం లఘు చిత్ర యూనిట్ కాట్నపల్లి గ్రామ శివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, విలేజ్ కుర్రాళ్ళు అనే టైటిల్ తో సమాజంలో జరుగుతున్న కుల వివక్షపై చిత్ర దర్శకుడు షైనీ కళ్యాణ్ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న 100 వ లఘు చిత్రాన్ని కాట్నపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, తెలంగాణ లఘు చిత్రాల నిర్మాతల మండలి సభ్యులు క్లాప్ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు పలువురు మాట్లాడుతూ, అందరూ ఆదరించి, లక్షకు పైచిలుకు వ్యూస్ తో విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోనటీనటులు శ్రీనివాస్, సంధ్యారాణి, రజిత, మంజుల ,బండారి రాధా కిషన్ ,శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి



**సుల్తానాబాద్,మార్చి 20 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని డాక్టర్ ఆరే సతీష్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గట్టపెల్లి గ్రామ జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డాక్టర్ ఆరే సతీష్ పాల్గొని విద్యార్థులకు పెన్నులు,పరీక్ష ప్యాడ్లు, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని,గట్టేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి అన్నపూర్ణ, ఉపాధ్యాయ బృందం రవికుమార్, రవీందర్రావు, సమ్మిరెడ్డి, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువశక్తి పథకం అమలుపట్ల హర్షం

- కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సొనాయి టెంకం శివరామకృష్ణ

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 20:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం యువతి యువకుల అభ్యున్నతి కొరకు రాజీవ్ యువశక్తి పథకం అమలు చేయడం పట్ల అంబేద్కర్ విగ్రహం సమీపంలో హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచే పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు రానవేన క్రాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర గోవర్ధన్ ఎనగంటి నవీన్ మేడి అశోక్ గౌడ్ గుర్రం ప్రశాంత్ రేండ్ల నరేష్ కోరే రాజు మోటం రాజశేఖర్ మూల కిరణ్ ప్రేమ్సాగర్ తాండ్ర మల్లయ్య పరం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మామిడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఉద్యాన అధికారి రోహిత్



**చొప్పదండి, మార్చి 20 (ప్రజా జ్యోతి):** పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసాధారణ వాతావరణం దృశ్య మామిడి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చొప్పదండి డివిజన్ ఉద్యానవన అధికారి రోహిత్ చింతల అన్నారు. మామిడి పంటలో పూత, పిందెలు రాలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

**ప్రశ్న:** ఈ వేసవిలో మామిడి పంటలో పూత, పిందలు రాలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపండి?

**ఉద్యాన అధికారి జ:** వాతావరణం లో జరిగే అసాధారణ మార్పులె దీనికి ప్రధాన కారణం ఈ వాతావరణాన్ని స్థిరీకరించుకోవడానికి మామిడి రైతులు ఉదయం, సాయంత్ర కాలం లో రెండు గంటల చొప్పున నీరు కట్టాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే తేమ శాతం ఎల్లప్పుడూ ఉండి మామిడి తోటలో వాతావరణం స్థిరీకరణ జరుగుతుంది. పిందలు రాలడం గణనీయంగా చాలా వరకు తగ్గిపోతుంది. దీనికి తోడు 10 లీటర్ల నీటికి 10 గ్రాముల జింకు సల్ఫేట్ + 10 గ్రాముల బోరన్ + 100 గ్రాముల పొటాషియం నైట్రేట్ + 2 మి.లి ప్లానోఫిక్స్ పిచికారి చెయ్యడం వలన కాయ పరిమాణం పెరిగి మంచి నాణ్యత తో ఉంటుంది .

**ప్రశ్న:** కాయ దశలో ఉన్న మామిడి లో వొచ్చే చీడపీడల గురించి చెప్పండి ?

**ఉద్యాన అధికారి జ:** కాయ దశలో ఉన్న మామిడి తోటలో ప్రధానంగా నల్లి, పండు ఈగ ఉదృతి ఎక్కువగా ఉంటుంది. నల్లి ఉదృతిని నివారించడానికి లీటరు నీటికి 2 మి.లి ఫిప్రోనిల్ లేదా 2 మి.లి మిథైల్ డెమటాన్ కలిపి పిచికారి చేయాలి.పండు ఈగ ఉద్ధృతిని నివారించడానికి మలాతియాన్ లీటరు నీటికి 2 మి.లి కలిపి పిచికారి చేయాలి. లింగాకర్శక బుట్టలు వాడటం వలన మగ ఈగలను కట్టడి చేయవచ్చును. అదేవిధంగా లీటరు నీటికి మలాతియాన్ 2 మి.లి బెల్లం కలిపిన ఎర బుట్టలను తోటలో అక్కడక్కడ పెట్టుకొని సమర్థవంతంగా నివారించవచ్చును.

## 25న రామగుండం కార్పొరేషన్ ఎదుట ధర్నా

- హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల




**గోదావరిఖని , మార్చి 20 (ప్రజా జ్యోతి):** రామగుండం కార్పొరేషన్ ఎదుట ఈ నెల 25న ధర్నా చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.మహేశ్వరి తెలిపారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ ధర్నాకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరు కానున్నట్లు వెల్లడించారు.ఈ నెల 10నుంచి 15వరకు కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ లలో సర్వే చేపట్టామని,దాదాపు అన్ని డివిజన్ లలో డ్రైనేజ్,నీటి,ఇండ్ల సమస్యలతో పాటు అనేక సమస్యలు ప్రజల నుంచి తమ దృష్టికి వచ్చాయన్నారు.ఈ నెల 15నుంచి 20వరకు కార్పొరేషన్ కమిషనర్, ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేసినట్లు చెప్పారు.చాలామందికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందడం లేదని,ఉచిత విద్యుత్ గాని డబుల్ బెడ్ రూమ్ గాని అందడం లేదని తెలిపారు.ఇప్పటికే తాము ఇండ్లు లేని వారి కోసం పోరాటం చేసి 600 మందికి ఇండ్లు ఇప్పించామని,వారికి పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై తాము చేస్తున్న ఈ ధర్నా కు పార్టీ నాయకులు, కార్మిక నాయకులు,కార్యకర్తలు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు ఎం.సారయ్య,భాస్కర్,సృజన,రజిత,సరిత,అనూష,సులోచన, పావని,స్వప్న,అరుణ జ్యోతి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని సందర్శించిన ప్రత్యేక అధికారి



**చొప్పదండి, మార్చి20( ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీని గురువారం ఆస్తిపన్ను వసూళ్ల ప్రత్యేక అధికారి(హైదరాబాద్) శ్రీపాద రాజేశ్వర్ సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ల సమావేశంలో తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 31 తో గడువు ముగుస్తున్నందున 100% లక్ష్యం సాధించాలని ఆదేశించారు. పన్ను బకాయిలు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. లేని యెడల చట్ట ప్రకారం తగిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

# అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం

- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్
- బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించినప్పుడే ఆ బిల్లుకు సార్ధకత ఏర్పడుతుంది.
- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నర్సింగోజు.
- బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదింపచేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.



**కరీంనగర్ బ్యూరో, మార్చి 20, (ప్రజాజ్యోతి):** అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశ పెట్టినటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చేలా కేంద్రం పై ఒత్తిడీ తీసుకురావాలి.ఈ బిల్లు పాస్ అయ్యే విధంగా పార్లమెంట్లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఎంపీలను ఒప్పించి బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లు అమలయ్యే విధంగా చూడాలని అలాగే ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పించినప్పుడే పూర్తి ఫలాలు బీసీలకు అందుతాయి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా వివిధ బీసీ సంఘాల కుల సంఘాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించేందుకు సహకరించిన వివిధ పార్టీలకు,అలాగే బీసీ ఉద్యమ కారులకి,కుల సంఘాల నాయకులకు బీసీ సంఘాల నాయకులకు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పర్శరాం, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటీ స్వరూప, పెద్దపెల్లి జి ల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్, కొమరవ్వ,పండుగ గంగా, మన్య సుమ,బోడ లక్ష్మి వివిధ జిల్లాల బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**చొప్పదండి, మార్చి 20 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ, శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్, పట్టణ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, సామిడి శ్రీనివాస్, నేరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, కల్లెపెల్లి అజయ్ బాబు,గుండేటి విజయ్, కోలాపూరి శ్రీకాంత్,నల్లాల అఖిల్, మండల నాయకులు,జిల్లా నాయకులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్ లు,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,కార్యకర్తలు అభిమానులు, మహిళ సంఘాలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఏబీవీపీ క్రీడోత్సవ్ బహుమతి ప్రధానోత్సవం



**చొప్పదండి, మార్చి 20(ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చొప్పదండి శాఖ , స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతి ప్రధానం చేశారు. గత జనవరి 28,29,30 తేదీలలో చొప్పదండి లో క్రీడలపోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో భాగంగా కోకో కబడ్డీ వాలీబాల్ క్రికెట్ లను నిర్వహించారు. ఇందులో భాగంగా విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏబీవీపీ కన్వీనర్ పూసాల విష్ణు, వీనాధరి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ విష్ణు మాట్లాడుతూ చోడో మొబైల్, ఛలో మైదాన్ అంశంతో విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చదువుల మీద దృష్టి పెడుతూ ఆటలకు దూరం అవుతున్నారనీ, తద్వారా శారీరక దృఢత్వాన్ని పూర్తిగా కొల్పోతున్నారన్నారు. మానసికంగా అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని మొబైల్ లలో ఆటలను తగ్గించి, మైదానంలో ఆటలు ఆడాలని సూచించారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా దేశాభివృద్ధిలో ముందుకు సాగాలని, అబ్దుల్ కలాం కలలు కలండి సహకారం చేసుకోండి అన్న మాటలు గుర్తు చేస్తూ మన లక్ష్యాలను సాధించాలన్నారు. దేశాన్ని మరింత ముందుకు నడిపించే బాధ్యత యువకుల పైనే ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే యువత నేడు బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ ఎంజాయ్మెంట్ అనే నెపంతో డ్రగ్స్, గంజాయి మత్తుమాదకద్రవ్యాలకు అలవాటు పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు యువత అంతా మైదానం లో క్రీడలు ఆడితే మత్తుమాదకద్రవ్యాలను అలవాటు కాకుండా ఉంటారన్నారు. ఏబీవీపీ ప్రారంభమైనప్పటినుండి స్వామి వివేకానంద, నేతాజీలను ఆదర్శంగా తీసుకొని యువత అంతా ఏకతాటిపై తీసుకువచ్చే విధంగా ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటిని వినియోగించుకుంటూ యువత మరింత ముందుకు వెళ్లి రాష్ట్ర జాతీయ స్థాయిలలో క్రీడలను ఆడాలని పిలుపునిచ్చారు. అనంతరం విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన పీఈటీలను సత్కరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ , జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునగంటి రాజు, స్పోర్ట్స్ కన్వీనర్ జెట్టి సిద్ధార్థ , టౌన్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్, అజయ్ , వెంకటేష్, శ్రీహరి, వికాస్, సాయి,తదితరులు పాల్గొన్నారు .

## బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి



**చొప్పదండి, మార్చి 20 ( ప్రజా జ్యోతి ):** బీసీ రిజర్వేషన్ బిల్లును భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేరిస్తే చట్టబద్ధంగా రక్షణ ఉంటుందని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి



**చొప్పదండి, మార్చి 20(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థి బిసవేణి రాజశేఖర్ గౌడ్ గురువారం ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులు అందించినట్లు తెలిపారు. తాను చదివిన ఈ పాఠశాల పై మమకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పూర్వ విద్యార్థి కంది అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి ఈటల జన్మదిన వేడుకలు



**హుజురాబాద్ రూరల్ ,మార్చి 20 ( ప్రజా జ్యోతి ) :** మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొరగాల సారయ్య, అంకతి వాసు, గంగిశెట్టి ప్రభాకర్, శివ, రాజు పాల్గొన్నారు.

## మాంసం విక్రయాల వద్ద కార్పోరేషన్ అధికారులు తనిఖీలు






**గోదావరిఖని , మార్చి 20 (ప్రజా జ్యోతి ) :** మాంసం వ్యాపారులు తమ అమ్మకం దుకాణాల వద్ద మేకలు,గొర్రెలు వధిస్తే జరిమానా విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. రామ గుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు గురువారం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా అమ్మకం దుకాణాల వద్ద మేకలు వధిస్తున్న ముగ్గురు వ్యాపారులకు ఒకొక్కరికీ రూ.1000 చొప్పున జరిమానా విధించారు.కుళ్లిన మాంసం వ్యర్థాలు విచ్చలవిడిగా ముందున్న రోడ్లపై,సమీపంలోని కాలువలలో పడవేయడం వలన పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదులు వచ్చాయని,మాంసం దుకాణాలను కళ్యాణ్ నగర్ ప్రాంతం నుండి తరలించాలని సూచించారు.నిషేధిత ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదని ఆదేశించారు.శానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,సూపర్వైజర్ దయానంద్,సంపత్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు.ఆస్తిపన్ను చెల్లించని వ్యాపార సంస్థలను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం సీజ్ చేశారు.లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఏళ్ల తరబడి ఆస్తి పన్ను బకాయలు చెల్లించకుండా పలు దఫాలుగా నోటీసులు జారీ చేసినప్పటికి స్పందించని నాలుగు వ్యాపార సంస్థలను నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు సీజ్ చేశారు.డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,ఆర్ ఓ ఆంజనేయులు,ఆర్ ఐ శంకర్ రావు,ఖాజా,a వార్డు అధికారులు సంకీర్తన, శ్రీనివాస్,సాయి పాల్గొన్నారు.

# దళిత బంధు నిధుల జాడేది

- జేడిఎస్ నేత వాసు వడ్లూరి




**హుజురాబాద్ రూరల్,మార్చి 20 ( ప్రజాజ్యోతి ):** రెండో విడత దళిత బంధు నిధులపై బ్యాంకులో ఫ్రీజింగ్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేటి వరకు నిధుల పై ఫ్రీజింగ్ ఎత్తివేయలేదని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ.... దళిత బంధు కొటేషన్ల పేరిట గతంలో దళారులు కోట్లు దండుకున్నారని, దళారీ వ్యవస్థ లేకుండా ఆ నిధులు నేరుగా వారి ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా నిధులపై వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి దళితుల జీవితాల్లో వెలుగు నింపాలన్నారు.ఏదో ఒక ఎన్నికల పేరిట ప్రభుత్వం నిధుల ఫ్రీజింగ్ ఎత్తివేసే విషయంలో కావాలనే కాలయాపన చేస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. నియోజకవర్గంలోని దళితులు మనోవేదనకు గురవుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వం కాలయాపనకు స్వస్తి పలికి దళితుల అకౌంట్ లో ఉన్న డబ్బుపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రైతులకు రాయితీ పై పనిముట్లు

- ఏడిఏ సునీత



**హుజురాబాద్ రూరల్ మార్చి 20 ( ప్రజా జ్యోతి ):** వ్యవసాయ యాంత్రికరణ ఉప పథకము కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించుటకు ప్రభుత్వం నిశ్చయించినందున అర్హులైన మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని హుజు రాబాద్ సహాయ వ్యవసాయ సంచాల కులు గూండా సునీత అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈ యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని అన్నారు. హుజురా బాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవం క, సైదాపూర్ మండలాల్లో మహిళా రైతు లు బ్యాటరీ స్ప్రేయర్స్ – 32, పవర్ స్ప్రేయర్స్ – 32, రోటావేటర్స్ – 20, (డిస్క్ హారోస్/కల్టివేటర్స్/ ఎంబి ప్లవ్/కేజ్ వీల్స్) – 22 పనిముట్లను రాయితీ పై ఇస్తారని అన్నారు. ఆసక్తి, అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు పత్రముతో ఒక ఫోటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ తో పని చేయు యంత్రా లకు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి ఆయా మండల వ్యవసాయ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కొరారు

# పది పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు పేరు తేవాలి

- మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత



**కరీంనగర్ క్రైం,మార్చి 20,ప్రజాజ్యోతి:** పదోతరగతి విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మహిళా స్టేషన్ సిఐ పి.శ్రీలత సూచించారు.పదోతరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత విద్యార్థులకు ప్రత్యేక సూచనలు చేశారు.పరీక్ష కేంద్రాలకు 30 నిమిషాల ముందుగా చేరుకోవాలన్నారు.లేని పోని ఆలోచనలతో మానసికం గా కుంగి పోవొద్దని ఎలాం టి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తేనే మంచిఫలితా లు వస్తాయన్నారు, ఎండలు ఉన్నందున తరచు నీళ్లు తాగుతూ సకాలంలో భోజనాలు చేసి అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షకేంద్రంలోకి మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రికల్ వస్తువులు అనుమతి లేనందున పోలీస్ వారికి సహకరించాలని ఆమె కోరారు.ప్రశాంతంగా పరీక్షలను రాసి ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని సిఐ పేర్కొన్నారు.

# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్




**కరీంనగర్ క్రైం,మార్చి 20, ప్రజాజ్యోతి :** కరీంనగర్ రూరల్ డివిజ న్ ఏసీపీ కార్యాలయాన్ని గురువారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ఆలం తనిఖీ చేశారు,డివిజన్ పరిధి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం,పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మించాండని ఎంపీడీఓ కు వినతి



**రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మురికి కాలువ నిర్మించాండని ఎంపీడీఓకు రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని శివరాం నగర్ ప్రజలు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో మురికి కాలువ నిర్మాణం లేక ఇబ్బందులు పడుతున్నామని, శ్రీరామ్ సాగర్ కాలువలోని నీరు, గ్రామంలోని ఇళ్ళ నుంచి వచ్చే నీరు, మురికి కాలువలో చేరి ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి కాలువ కావడంతో పందులు సైర విహారం చేస్తూ, వ్యాధులకు కారణం అవుతున్నాయని తెలిపారు. సమస్య పరిష్కారానికి దృష్టి సారించి కాలువ ను నిర్మించాలని కొరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మైలరం శ్రీనివాస్, ఆవుల గురుమూర్తి, మామిడాల సందీప్, సాగర్, పొన్నం రవీందర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ





**రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** వివిధ కణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలని గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించారు. మంథని పట్టణనికి చెందిన సువర్ణ ముత్తన్న మరియు దుద్దిల్ల మోహన్ రావు,మరియు కూకట్ల సాయి తేజ గార్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి భరోసా కల్పించారు.

# ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- 14 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమే
- కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్ రూరల్,మార్చి 20,ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ప్రజాపాలన అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినఅయినప్పటికీ ప్రజలకు చేసింది శూన్యమేనని మాజీమంత్రి,కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు, గురువారం కరీంనగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి,కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కరీంనగర్ విస్తృతంగా పర్యటించారు. కొత్తపెల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో నాలుగున్నర కోట్ల రూపాయలతో ఖాజీపూర్ నుండి ఐలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం కరీంనగర్ పట్టణంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ కు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల స్థానిక మాజీ కార్పొరేటర్ జంగిలి సాగర్ తో కలిసి, డి ఎం ఎఫ్ టి నిధులు సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. తదనంతరం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపూర్ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సి ఆర్ ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో సాగు నీరంధక పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఎన్ని నెలలు అయినా నియోజకవర్గానికి ఒక్క రూపాయి మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నగర టిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ సర్పంచి ఊరడి మల్లారెడ్డి– మంజుల, ఉప సర్పంచులు సుంకిశాల సంపత్ రావు, అరే శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ గోనె నరసయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, పలువురు టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ "బ్లింక్"





**కరీంనగర్ బ్యూరో, మార్చి 20, (ప్రజాజ్యోతి):** ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అవగాహన కల్పించాలని,వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ఆచార్య యు.ఉమేష్ కుమార్ గారు, ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి,ఇతర అతిధులతో కలసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో " బ్లింక్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని,అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో డా.వి.నరేందర్ రెడ్డి, సారధ్యంలో విద్యార్థులకు వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహించడం చాలా అభినందనీయమని, ప్రోత్సాహకాలను అందించడం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని హర్షం వ్యక్తం చేసారు.డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషిచేయడం చాలా గొప్ప విషయమని, వారికి కావలసినటువంటి వనరులను కల్పించి అద్భుతాలు చేస్తూన్నారని తెలిపారు. విద్యార్థులకు గత 35 సం॥లుగా నాణ్యతమైన విద్యనందించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మరియు మీ సహాయసహాకారాలతో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేస్తూందని ఆశాభావం వ్యక్తం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "జనని జనని", “ఛలో...ఛలో వచ్చిందమ్మా...ఆనందం తెచ్చిందమ్మ", "స్నేహితుడా... ఓ స్నేహితుడా", “ఓయ్ బాటసారి.. చూద్దామా మన వేడుకలను చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేపట్టినటువంటి నవ్వుతో జబర్దస్త్ కార్యక్రమం కడుపారా నవ్వింపజేసింది. అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహింపబడిన వివిధ ప్రతిభపాటవ పోటీలలో, పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ శాతవాహన ఆధ్వర్యంలో సప్తవర్ణాల కార్యక్రమం



**కరీంనగర్ బ్యూరో ,మార్చి 20, (ప్రజాజ్యోతి):** వాసవి క్లబ్ శాతవాహన కరీంనగర్ వారు నిర్వహించిన సప్తవర్ణాల కార్యక్రమం ఘనంగా సాగింది. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వీఎన్. డైమండ్ స్టార్ ఇరుకుల్ల రామకృష్ణ గుడ్ క్లబ్ విసిటింగ్‌లో భాగంగా స్థానిక వైశ్య భవన్ వద్ద జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని, నిరుపేద కుటుంబాలకు ఆహార పదార్థాల పంపిణీని, అలాగే ఆర్థికంగా వెనుకబడ్డ మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంగవైకల్యంతో బాధపడుతున్నవారికి ఫింగర్ ఎక్సర్సైజ్ కిట్స్ పంపిణీ చేసి, వారిలో నూతన ఆశలు రేకెత్తించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎలగందుల మునీందర్, ప్రధాన కార్యదర్శి వొళ్లాల సత్యనారాయణ, జోన్ చైర్ పర్సన్ శ్రీ పోకల లక్ష్మీనారాయణ, రీజినల్ చైర్ పర్సన్ శ్రీ రాధాకృష్ణ తదితరులు పాల్గొని, కార్యాచరణను విజయవంతం చేశారు. అనేక మంది క్లబ్ సభ్యులు, ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది.

## రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటాం

**రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం రత్నాపూర్ లోని యూనియన్(ఆంధ్రా బ్యాంకు) బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు లు అన్నారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకుల, గ్రామస్థులతో సంతకాల సేకరించి, గురువారం కరీంనగర్ లోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో డీజీఎం కు వినతి పత్రాన్ని అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సుమారు గత 40 సంవత్సరాల క్రితం ఆంధ్రా బ్యాంక్ ను గ్రామంలో ఏర్పాటు చేసారు. సింగరేణి ఉద్యోగుల కోసం మరియు స్థానిక నాలుగు గ్రామాల కోసం ఈ బ్యాంకును అప్పట్లో ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకు తదనంతరం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సెంటినరికాలనీలోని సింగరేణి సి–2 క్వార్టర్లలోకి తరలించి 30 సంవత్సరాలు దాటింది. గత 10 సంవత్సరాల క్రితం ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి ప్రతిపాదనలు తయారు కాగా అప్పట్లో గ్రామస్థులు అడ్డుకోవడం జరిగింది. ప్రస్థుతం మా గ్రామంలో బేగంపేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్, మా రత్నాపూర్ గ్రామ యూనియన్ బ్యాంకులు ఉన్నాయి. ఇప్పటికే రత్నాపూర్ బ్యాంకులో ఎటిఎం మిషన్ ను తోలగించారు. త్వరలో ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి టెండర్లు పిలిచినట్లు తెలిసింది. మా రత్నాపూర్ గ్రామంలో ఉన్న బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించి, బేగంపేట గ్రామంలో ఉండాల్సిన యూనియన్ బ్యాంకును మా గ్రామంలో ఉంచడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. మా రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే గ్రామస్థులం అడ్డుకుంటామని ఆమె తెలిపారు. సెంటినరికాలనీలో ఎస్.బి.ఐ బ్యాంకును పూర్తిగా మరమ్మత్తులు చేసి సింగరేణి యాజమాన్యం అప్పగించింది. ఇక్కడ రత్నాపూర్ ఆంధ్రాబ్యాంకు సింగరేణి పరిధిలో ఉన్న యాజమాన్యం పట్టించుకోవడం లేదనీ తెలిసింది. అవసరమైతే మీ అధికారులు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇక్కడే మరమ్మత్తులు చేయించి బ్యాంకును తరలించవద్దనీ ఆమె కోరారు. మా గ్రామంలో మా బ్యాంకును ఉంచి, బేగంపేట బ్రాంచ్ బ్యాంకును ఆ గ్రామానికి తరలించాలి. అందరికి అనువుగా ఉన్న రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే ఆందోనలు చేపడుతామని ఆమె అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండు.అంజన్న, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు, మండల బిజెపి అధ్యక్షులు కొండు లక్ష్మణ్, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్,పానగంటి వీరేశం,బాద్రాపు కృష్ణ మూర్తి,కెక్కర్ల. సమ్మయ్య, సారయ్య,మండలి శంకర్, పానగంటి.ప్రశాంత్, జక్కుల శ్రీనివాస్, బెజ్జల రాజయ్య, కాపర్తి వెంకటేష్, కొండు వేణు,మెడగొండ రవి,ఒర్రె సురేష్, వేముల రాజు,కట్ట సంతోష్, భోగే సతీష్,చింతమ్ కిరణ్,బీమిని రమేష్,ఇండ్ల అవినాష్ తదితరులు సంతకాలు చేశారు.

## కల్వచెర్ల మున్నూరు కాపు సంఘం యూత్ వింగ్ అధ్యక్షునిగా రేండ్ల కృష్ణమూర్తి



**రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి):** మండలంలోని కల్వచెర్ల గ్రామ మున్నూరు కాపు సంఘం యూత్ వింగ్ అధ్యక్షునిగా రేండ్ల కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గ్రామంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో సంఘం యూత్ వింగ్ కమిటీ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా రేండ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు గా రేండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా జాపత్రి శేఖర్, కోశాధికారిగా రేండ్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షునిగా ఆకుల శ్రీనివాస్ ను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**చిగురుమామిడి మార్చి 20 (ప్రజా జ్యోతి) :** మండలంలో రేపటి నుండి ప్రారంభ మయ్యే పదవ తరగతి పరీక్ష లకు మండలంలోని జెడ్పి హెచ్ఎస్ చిగురు మామిడి పరీక్షా కేంద్రంలో 119 మంది విద్యార్థులు,అదే విధంగా జెడ్పి హెచ్ఎస్ ఇందుర్తి పరీక్షా కేంద్రంలో 137మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలు చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారని,పరీక్ష ఉదయం 9:30మధ్యాహ్నం 12:30వరకు ఉంటుందని విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా పరీక్ష రాయాలని, విద్యార్థు లంతా 9గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాధికారి వి.పావని తెలిపారు.రెండు సెంటర్లలో అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలు సజావుగా నడుచుటకు అందరూ సహకరించాలని కోరారు.

## సీఐ సృజన్ రెడ్డి ని పరామర్శించిన కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 20 ( ప్రజాజ్యోతి):** కరీంనగర్ టూ టౌన్ సిఐ కొరిపెల్లి సృజన్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం వారి స్వగ్రామమైన నిర్మల్ జిల్లా కేంద్రం శాంతినగర్ వారి నివాసంలో సృజన్ రెడ్డి కుటుంబ సభ్యులను స్వర్గీయ తుమ్మేటి సమ్మిరెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు.. అనంతరం స్వర్గీయ మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపినారు మధుసూదన్ రెడ్డి మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పుల్యాల వినోద్ కుమార్, బిట్ల రాజు, లాజర్ పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



కరీంనగర్ క్రైం, మార్చి 20, ప్రజాజ్యోతి:అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కరీంనగర్ లో గురువారం చోటు చేసుకుంది, వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ స్టేడియం వద్ద గురువారం ఓ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టాము,మృతుడు కటారాంపూర్ కు చెందిన జంకుటి స్వామి ప్రసాద్ (38) గా గుర్తించాము. మృతుని భార్య చనిపోవడంతో తాగుడుకు బానిసై అప్పుడప్పుడు ఫిట్స్ వస్తున్నట్లు మృతుని తమ్ముడు తెలిపాడు, మృతుని తమ్ముడు రాజేంద్ర ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## నాలాలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



కరీంనగర్ క్రైం,మార్చి 20, ప్రజాజ్యోతి: కరీంనగర్ లో గుర్తు తెలియని మృతదేహం నాలాలో లభ్యం అయింది.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు పంచనామ చేసి మృతదేహాన్ని స్వాధీనం చేసు కున్నారు.వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం గురువా రం మధ్యాహ్నం ఎన్టీఆర్ విగ్రహం బై పాస్ రోడ్ లో అల్గాపుర్ కాలనీ కి వెళ్లే దారిలోని ఓ నాలా లో ఒక గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమయ్యింది, మృతదేహం గుర్తుతెలియనంతగా కుళ్ళి పోయి ఉన్నదని మృతుని వయసు సుమారు 41 నుంచి 50 సంవత్సరాలు వరకు ఉంటుందన్నారు,మృతదేహాన్ని ఎవరైనా గుర్తు పట్టినచో కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫోన్ 83319 40591,87125 81999 కు తెలుపాలని సిఐ కోరారు.

# నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ తో బాసట

- మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం యువతి యువకులకు ఉపాధి కల్పనలో నిరుద్యోగులకు బాసట నిలుస్తుందని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం రూపకల్పనకు కృషిచేసిన రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు వారు ధన్యవాదాలు తెలుపారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని, దీని ద్వారా మూడు లక్షల వరకు ఆర్థిక సాయం ఆయా వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతుందనీ, ఈ పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్ల పై వారు నిలబడలానీ ఆకాంక్షించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని పేర్కొన్నారు.

## మృతి చెందిన కాంగ్రెస్ నేతకు ఘన నివాళి



రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి): రామ గిరి మండలం బేగం పేట గ్రామానికి చెంది న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటపల్లి సమ్మయ్య బుధవారం రాత్రి మృతి చెంద గా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ గురువారం భౌతిక కాయా నికి సందర్శిం చి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమ్మయ్య తన చిన్ననాటి నుండే కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరించే వాడనీ, అలాంటి కాంగ్రెస్ కు టుంబ సభ్యుడిని కోల్పోవడం తమకు తీరని లోటన్నారు. బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలువల శంకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీబీఎస్ ఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో పాల్గొనండి

- డాక్టర్ సముద్రాల విజయ సారథి




రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :మార్చి 23న యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయ ఆవరణలో జరగబోయే తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టి.బి.ఎస్. ఎస్.ఎస్) రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవుల ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపెల్లి జగన్మోహనశర్మ ఆదేశానుసారం ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో విధిగా జిల్లాలోని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సభ్యులందరూ పాల్గొని ప్రజాస్వామ్యబద్ధంగా సంఘ నాయకులను ఎన్నుకోవాల్సిందిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సంఘం రాష్ట్ర కోశాధికారిగా కొనసాగుతున్న డాక్టర్ సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు.

- ఓ పక్క కుక్కల భీభత్సం, మరోపక్క కోతులు, పందుల బెడద.
- శాశ్వత నివారణ చర్యలు లేవా....?
- భయం గుప్పిట్లో మండల ప్రజలు....!
- రోజు రోజుకీ పెరుగుతున్న కుక్కల, కోతుల బారినుండి తప్పించుకోవాలంటే సాహసం చేయాల్సిందేనా...?

## ప్రాణ సంకటంగా మారుతున్న...

# కుక్కలు కోతులు పందులు..!





ఎల్లారెడ్డిపేట, మార్చి, 20, (ప్రజాజ్యోతి): పెరుగుతున్న కోతుల, కుక్కల, పందుల బెడద నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని పలు వార్డులు, గ్రామాలలో అధిక సంఖ్యలో కోతులు సంచరిస్తూ, ఇంటి తలుపులు తెరచుకుంటే చాలు లోనికి ప్రవేశించి, నిత్యవసర సరుకులు, పప్పులు, కూరగాయలు, తీసుకువెళ్లడమే కాకుండా వాటిని కింద పడేస్తూ నానా హంగామా చేస్తూ, పిల్లలు, పెద్దలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు తరచూ ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. వాటి భారిన పడుతున్నారు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కోతుల సంఖ్య అంతంతకూ పెరగడంతో మండలంలోని ప్రజలు ఇంటి తలుపులు మూసి వేసుకొని ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై గతంలో జిల్లా, మండల, గ్రామ అధికారులకు సమాచారం అందించి, వినతిపత్రాలు అందించిన స్పందించడం లేదంటూ పలువురు మండల వాసులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నివాసం ఉంటున్న ఇండ్ల మధ్య ఇంటి పైన గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాయి. సంబధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కోతుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పట్టణంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై అధికారులకు సమాచారం అందించినా స్పందించడం లేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నివాసం ఉంటున్న ఇండ్ల మధ్య గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో కోతుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### రోడ్డుపై నడవాలంటే టెర్రర్ పుట్టిస్తున్న కుక్కలు..

మండలంలో గతంలో అనేకసార్లు కుక్కల దాడులలో ప్రజలు గాయాల బారిన పడి ఆస్పత్రి పాలయ్యారు.. గ్రామాలలో ఊర కుక్కలను నిర్మూలించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిళ్ళు ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడకసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నిసార్లు కుక్కలు దాడి చేసిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. స్కూల్ నుంచి విద్యార్థులు ఇంటికి వెళ్తుంటే వెంటపడి కరిచిన ఘటనలు కోకొల్లలు, పాఠశాల నుండి విద్యార్థులను ఇంటికి తీసుకు వెళ్లడానికి తల్లిదండ్రులే రావాల్సిన పరిస్థితి మండలంలో నెలకొంది. ఇంకా ఎన్ని ఘటనలు జరిగితే అధికా రులు స్పందిస్తారో అర్థం కావడం లేద ని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

### కాలనీలను కంపు కంపు చేస్తున్న పందులు.

పందుల వల్ల అనేక రోగాలు సమస్యలు తలెత్తుతున్న ఇప్పటికే అధికారులు స్పందించడం లేదు ఊరి అవతల పందుల షెడ్లు నిర్మించుకోవాలని పందుల కాపరులకు యజమానులకు అధికారులు పలుమార్లు సూచించిన హెచ్చరించిన ఫలితం లేదు.. గతంలో పందులను నిర్బంధించేవారు వచ్చిన వారితో గొడవకు దిగి పందులను తీసుకెళ్లనివ్వలేదు.. ఇలా పందుల కాపర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మూడు సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు.. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులకు పలు సూచనలు చేయాలని ఈ ఇబ్బందుల నుంచి ప్రజలను విముక్తులను చేయాలని స్థానికులు కోరుతున్నారు